# సబ్బండ వర్గాల సంక్షేమమే బీఆర్ఎస్ ధ్యేయం



కార్మిక సంఘాల నాయకులతో కలిసి సంఘీభావం ప్రకటిస్తున్న ఎమ్మెల్యే సతీశ్‌కుమార్ తదితరులు

- సీఎం కేసీఆర్ నేతృత్వంలో కార్మికులు, కర్షకులు, చేతి వృత్తుల జీవితాల్లో వెలుగులు
- అబద్ధాల కాంగ్రెస్‌కు ఓటేస్తే కరువుకు స్వాగతం పలికినట్లే
- హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్
- హుస్నాబాద్‌లో బీఆర్టీయూ, అనుబంధ కార్మిక సంఘాల ఆత్మీయ సమ్మేళనానికి భారీ స్పందన

హుస్నాబాద్, అక్టోబర్ 29: రాష్ట్రంలోని సబ్బండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా బీఆర్ఎస్ పనిచేస్తున్నదని, సీఎం కేసీఆర్ పాలనలో కార్మికులు, కర్షకులు, చేతివృత్తుల వారి జీవితాల్లో వెలుగులు నిండాయని ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కమార్ అన్నారు. ఆదివారం హుస్నాబాద్ మండలం పోతారం(ఎస్)లోని శుభం గార్డెన్స్‌లో నియోజకవర్గ స్థాయి బీఆర్టీయూతో పాటు దాని అనుబంధ సంఘాల ఆత్మీయ సమ్మేళనం జరిగింది. ఏడు మండలాల నుంచి భారీ సంఖ్యలో కార్మికులు తరలివచ్చారు. మాజీ మంత్రి, ఎన్నికల ఇన్‌చార్జి ఇనుగాల పెద్దిరెడ్డి, బీఆర్టీయూ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు రూప్‌సింగ్‌తో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు. కార్మికులకు బీమా సౌకర్యంతో పాటు ఇతర సంక్షేమ పథకాలన్నీ వర్తించేలా కృషిచేశామన్నారు. 2014కు ముందు కార్మికులు పనిచేసేందుకు కూడా పనిదొరికేది కాదని, ఇప్పుడు ఎక్కడ చూసినా పచ్చని పంటలు, వ్యవసాయ అనుబంధ పరిశ్రమలు అభివృద్ధి చెంది కార్మికులకు ఉపాధి దొరుకుతున్నదన్నారు. కాంగ్రెస్ చెప్పే మాటలు వింటే మళ్లీ పదేండ్లు వెనకకు పోయి కరువు విలయతాండవం చేస్తున్నదన్నారు. కార్మికులు, కర్షకులు ఇతర పార్టీలకు ఓటు వేయకుండా ప్రజా సంక్షేమం కోసం పాటుపడే బీఆర్ఎస్‌కు ఓటు వేసి హుస్నాబాద్ నియోజకవర్గంలో భారీ మెజార్టీని ఇవ్వాలని కోరారు. ఆత్మీయ సమ్మేళనానికి భారీ సంఖ్యలో తరలివచ్చిన కార్మికులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. సమావేశంలో జిల్లా పరిషత్ వైస్‌చైర్మన్ రాయిరెడ్డి రాజిరెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న, వైస్‌చైర్‌పర్సన్ అయిలేని అనితారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ ఎడబోయిన రజనీతిరుపతిరెడ్డి, ఎన్ఎల్‌సీఎఫ్ డైరెక్టర్ దండుగుల రాజ్యలక్ష్మి, బీఆర్టీయూ నియోజకవర్గ అధ్యక్షుడు రమేశ్, వివిధ కార్మిక సంఘాలు, బీఆర్ఎస్ నాయకులు రాజలింగం నాయక్, ఇంద్రాల సారయ్య, పెసరు సాంబరాజు, బొమ్మగాని శ్రీనివాస్, రాజునాయక్, తిరుపతినాయక్, ఎడబోయిన తిరుపతిరెడ్డి, ఆకుల వెంకట్, చొప్పరి శ్రీనివాస, క్రాంతిరెడ్డి, విజయభాస్కర్, ఏడు మండలాల నుంచి తరలివచ్చిన కార్మికులు, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

### గులాబీ జెండా ఎగరవేయడంలో కార్మికులు భాగస్వాములు కావాలి

*-బీఆర్టీయూ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు రూప్‌సింగ్*



నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా ఎల్లవేళలా పనిచేస్తూ ప్రజలకు అందుబాటులో ఉంటున్న వొడితెల సతీశ్‌కుమార్ కారుగుర్తుకు ఓటు వేసి హుస్నాబాద్ నియోజకవర్గంలో ముచ్చటగా మూడోసారి గులాబీ జెండా ఎగరవేయడంలో కార్మికలోకం భాగస్వాములు కావాలని బీఆర్టీయూ రాష్ట్ర గౌరవాధ్యక్షుడు రూప్‌సింగ్ పిలుపునిచ్చారు. అనేక సంక్షేమ పథకాల ద్వారా కార్మికులకు లబ్ధి చేకూర్చడంతో పాటు కార్మిక చట్టాల అమలుకు కృషి చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దేనన్నారు. కార్మికులంటే ఒక్కతాటిపై, ఒక్క మాటపై ఉండేవారన్నారు. వచ్చే ఎన్నికల్లో కార్మికుల ఐక్యతను చాటాల్సిన అవసరం ఉందన్నారు. నియోజకవర్గంలోని కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పాటుపడుతున్న సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు.


### భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన ఘనత సీఎం కేసీఆర్‌దే

*-బీఆర్ఎస్ ఎన్నికల ఇన్‌చార్జి ఇనుగాల పెద్దిరెడ్డి*



రాష్ట్రంలోని భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ నిధిని ఏర్పాటు చేసి, కార్మికులందరికీ బీమా సౌకర్యం కల్పించిన ఘనత సీఎం కేసీఆర్‌దేనని మాజీమంత్రి, బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇన్‌చార్జి ఇనుగాల పెద్దిరెడ్డి అన్నారు. ప్రతి కార్మికుడికి గృహలక్ష్మి పథకం కింద ఇంటి నిర్మాణానికి రూ.3లక్షలు అందజేస్తామని తెలిపారు. కర్ణాటకలో 5గంటల కరెంటు ఇచ్చే కాంగ్రెస్ ఇక్కడ ఉచిత విద్యుత్ ఇస్తామని కల్లబొల్లి కబుర్లు చెబుతున్నదని విమర్శించారు. సుమారు 2వేల మందిని బలి తీసుకొని తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ అవసరం లేదని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేసే బీఆర్ఎస్‌ను ప్రజలు ఆదరించాలన్నారు. కార్మికులు, కర్షకులంతా ఐక్యంగా ఉండి సతీశ్‌ను భారీ మెజార్టీతో గెలిపించి, కేసీఆర్‌ను హ్యాట్రిక్ ముఖ్యమంత్రిని చేయాలని ఆయన పిలుపునిచ్చారు.





ఆత్మీయ సమ్మేళనానికి హాజరైన కార్మికులు

# రసమయిని భారీ మెజార్టీతో గెలిపించాలి

- బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు
- మండలంలో ఎన్నికల ప్రచారం
- అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అవగాహన

బెజ్జంకి, అక్టోబర్ 29 : మండలంలోని దాచారం, దేవక్కపల్లి, ఇతర గ్రామాల్లో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి రసమయి బాలకిషన్‌కు మద్దతుగా ప్రజాప్రతినిధులు, నాయకులు ఆదివారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామాల్లో ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ, అభివృద్ధి పనులు, ఎన్నికల తర్వాత చేసే సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కారు గుర్తుపై ఓటు వేసి భారీ మెజార్టీతో ఎమ్మెల్యేగా రసమయి బాలకిషన్ గెలిపించాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



దేవక్కపల్లిలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థికి మద్దతుగా ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు

## నేడు కోహెడలో ఎమ్మెల్యే వొడితెల ప్రచారం

కోహెడ, అక్టోబర్ 29 : మండలంలో నేడు (సోమవారం) హుస్నాబాద్ ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్ ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్నట్లు బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఆవుల మహేందర్ తెలిపారు. సోమవారం ఉదయం 10 గంటలకు పరివేదలో, 11 గంటలకు నకిరెకొమ్ములలో 12:30కు శ్రీరాములపల్లిలో, 3 గంటలకు తీగలకుంటపల్లిలో, 4:30 గంటలకు గొట్లమిట్టలో, 5:30 గంటలకు, నారాయణపూర్‌లో 7 గంటలకు, విజయనగర్‌కాలనీల ప్రచారం నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఎన్నికల ప్రచారం కార్యక్రమంలో మండలంలోని నాయకులు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి

- ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య

సైదాపూర్, అక్టోబర్ 29: హుస్నాబాద్ ఎమ్మెల్యేగా బీఆర్ఎస్ అభ్యర్థి వొడితల సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు సోమారపు రాజయ్య కోరారు. ఆదివారం మండలంలోని అమ్మనగుర్తిగ్రామంలో సింగిల్‌విండో చైర్మన్లు కొత్త తిరుపతిరెడ్డి, బిల్ల వెంకటరెడ్డి, సర్పంచుల ఫోరం అధ్యక్షుడు కొండ గణేశ్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ రావుల రవీందర్‌రెడ్డితో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనులను ప్రజలకు వివరించి కారుగుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ ఎస్సీవిభాగం మండలాధ్యక్షుడు ఎల్కపల్లి రవీందర్, గ్రామాధ్యక్షుడు గోనెల శ్రీనివాస్, మండల నాయకులు ముత్యాల వీరారెడ్డి, రాయిశెట్టి చంద్రయ్య, సర్జన ఎల్లయ్య, పూదరి ప్రభాకర్, నాయకులు వేముల రాజయ్య, భీంరెడ్డి అరుణ్‌రెడ్డి, శివకుమార్, అఫ్రీద్, యాదగిరి, మౌలానా, స్వామి తదితరులు పాల్గొన్నారు.



సైదాపూర్: అమ్మనగుర్తిలో ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు

# సీఎం కేసీఆర్‌తోనే పేదలకు న్యాయం

- ఎమ్మెల్యే వొడితెల సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలి
- మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న

హుస్నాబాద్ టౌన్, అక్టోబర్ 29 : పేదలకు సంక్షేమ పథకాలు అందించి వారి బతుకులు బాగుచేసిన నాయకుడు సీఎం కేసీఆర్ అని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితావెంకన్న అన్నారు. పట్టణంలోని 8వ వార్డులో ఆదివారం బీఆర్ఎస్ నాయకులతో కలిసి ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను ప్రజలకు వివరించారు. సాగు, తాగునీటిని అందించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతున్నదన్నారు. ప్రతిఇంటికి తాగు నీరు అందించిన నాయకుడు కేసీఆర్ అన్నారు. పట్టణాన్ని అభివృద్ధి చేసిన వొడితెల సతీశ్‌కుమార్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని ఆమె ఓటర్లకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ అయిలేని అనిత, మాజీ ఎంపీపీ ఆకుల వెంకట్, సుజాత, మున్సిపల్ మాజీ చైర్మన్ సుద్దాల చంద్రయ్య, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ఎండీ.అన్వర్, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ చిట్టి గోపాల్‌రెడ్డి, బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు పుష్ప, కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యు లు, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ చెన్నబోయిన దేవేందర్, నాయకులు పాల్గొన్నారు.